కె.బి.కృష్ణ

# ఊహాచెదవేసెనో ప్రణయ సుందరీ...

ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి మూడుముళ్ళ బంధంతో వధూవరులు ఒక్కటవుతారు. జీవితాంతం కలిసి వుంటామని ప్రమాణాలు చేసుకుంటారు. సుదీర్ఘకాలం ఆయురారోగ్యాలతో, గౌరవ ప్రతిష్టలతో, ప్రేమానురాగాలతో, స్థిరచిత్తంతో, నిష్కపటమైన నీతి వైశిష్ట్యాలతో, కీర్తిశోభలతో, మానవత్వంతో విలసిల్లాలన్న పెద్దల ఆశీర్వచనాలనే శ్రీరామరక్షగా జీవితకాలం కలిసి వుండేందుకుగానూ తొలి ఏడడుగులూ వేస్తారు. ఆ జంట జీవితమంతా సుఖసంతోషాలు పొంగిపొర్లాలన్నదే వారి తల్లిదండ్రుల ఆకాంక్ష.

వివాహానికి ముందు పెళ్ళిచూపులు వధూవరుల జీవితాంతం ఒక మరపురాని మధుర సంఘటన. అయితే ఆ తరువాత నిశ్చితార్థంతో వారి వైవాహిక బంధానికి పునాది ఏర్పడుతుంది.

చంద్రశేఖర్ పెళ్ళిచూపులలో వెన్నెలను చూసి, ఆమె సౌందర్యానికి ఫ్లాట్ అయిపోయి, తన తల్లిదండ్రులు తనను అడగకుండానే, వెన్నెల తండ్రితో "మీ అమ్మాయిని అడగండి నేను నచ్చానో లేదో" అనేశాడు. ఆ హాలులో వున్నవారందరూ గొల్లుమని నవ్వేశారు. కొంచెం స్పీడైపోయానేమోనని చంద్ర ముఖం చిన్నబుచ్చుకున్నాడు.

వెన్నెలను దగ్గరనుండి, బాగా దగ్గరనుండి చూడాలని కాంక్ష వుంది చంద్రకు. ఆ తరువాత ఆమెను ముట్టుకోవాలనే తొందరపడేది మనసు.

పెళ్ళిచూపుల్లో అతను ఆ మాట అనగానే వెన్నెల లోపలికి పారిపోయింది నవ్వుకుంటూ.

"ఇక అమ్మాయిని అడగనక్కర్లేదులెండి" అన్నారు వచ్చిన ముత్తయిదువలు, పెద్దమనుషులు నవ్వుకుంటూ.

ఆ వెనువెంటనే చంద్ర, వెన్నెలతోపాటుగా ఊటీ, కొడైకెనాల్, ముస్సోరీ, కులుమనాలీ, సిమ్లా మొదలైన విహార ప్రాంతాలలో యుగళగీతాలు పాడేశారు ఊహల్లో.

కోరుకున్న సౌందర్యరాశిని జీవిత భాగస్వామిగా పొందడంలో ఆనందం, తృప్తిని మించింది మరేదీ లేదని చంద్రకు తెలిసిపోయి పరమానందంగా వున్నాడారోజు.


ఇక తాను వలచిన రంభ, బంగారుబొమ్మతో, ఆమె సౌందర్యోపాసన మిగిలివుంది.

అది ఒక విశాలమైన ఏ.సి. బెడ్‌రూమ్. నేలంతా బుట్టలతో మల్లెపూలు గుమ్మరించారు. హైబ్రీడ్ బంతి పూలు, కనకాంబరాలతో గది చుట్టూ బోర్డర్, మధ్యలో అక్కడక్కడ పూలలాగా అలంకరించారు. పందిరి పట్టె మంచంపై బెడ్ కనుపించకుండా లిల్లీలు, మల్లెలు, కనకాంబరాలుతో దండలు కట్టారు. మంచం చుట్టూ గది అంతా మల్లెలు, లిల్లీల మనోహర గుబాళింపు. ఫారిన్ పెర్‌ఫ్యూమ్ స్ప్రే చేసి వుంది. గదిలో ప్రవేశించిన చంద్రకు మనసూ, శరీరమూ వశం తప్పేయి. ఈ స్వర్గంలో, తాను వలచిన రంభ, తన దేవేరితో ప్రణయ కలాపాలు. ఓహ్! అనుకున్న అతని హృదయం పరవశంతో ఊగిసలాడింది.

కల్యాణం జరిగేటప్పుడు పురోహితులు ఆమె నడుము చుట్టూ తాడు కట్టమంటే, ఆ తాడు ఆమె నడుముకు కడుతూ, బొద్దుగా, ముద్దుగా, కోవాముద్దలా వున్న నడుము ముందరి భాగాన్ని సున్నితంగా గిల్లినప్పుడు కిసుక్కుమని నవ్వినట్లు కాకుండా నవ్వింది.

మంగళసూత్రధారణ చేసేటప్పుడు, కొంటెగా జాకెట్లోకి తొంగి చూస్తూ సుతిమెత్తని ఆమె పచ్చని మెడపై, చూపుడువేలు, బొటనవేలు కలిపి మృదుపాశం పెట్టేడు. ఈసారి కిలకిలమంది తమ ఇద్దరికే వినిపించేట్లుగా.

తలంబ్రాలు పోసేటప్పుడు తను ఠీవిగా నిటారుగా కూర్చుంటే "ఏమిటది" అన్నట్లుగా కోపంతో తన మీనాలాంటి కళ్ళు మరింత పెద్దవి చేసి చూసింది తల





దించమని ఆదేశించినట్లుగా. అంత దేవిగారి కనుసన్నలతో యాంత్రికంగా తలదించేశాడు.

ఇలా ఆలోచనల్లో వున్న చంద్రను, కాలి గజ్జెల పట్టీల శబ్దం, ఆ వెనువెంటనే అమ్మలక్కల నవ్వులు చుట్టుముట్టాయి.

అటు చూశారు. పచ్చని పాదాలకు, బంగారు గజ్జెల పట్టీలు మెరిసిపోతున్నాయి. కుడిపాదంతో నేలపై చక్రాలు చుడుతోంది వెన్నెల. పచ్చని పాదాలకు ఎర్రని పారాణి, గులాబీలతో అలంకరించినట్లుగా మురిపిస్తున్నాయి.

చంద్ర భావకవి అయిపోయాడు. ఎప్పుడో తను చదివిన కవిత గుర్తుకు వచ్చింది.

ఆమె దగ్గరగా వెళ్ళి, ఆమె తెల్లని చీరను కొంచెం పైకెత్తిపాదాల వేపే చూడసాగేడు తన్మయత్వంతో. ఆ తరువాత ఆమెను నఖశిఖ పర్యంత్యం చూడసాగేడు. పాలతో పోటీపడే శుద్ధమైన తెల్లని జార్జెట్ చీరలో, అదే రంగు జాకెట్, జాకెట్ నిండుగా మగాడి రక్తాన్ని మరిగించే ఎదపొంగులు, జుట్టు వదులుగా జడవేసుకుంది.

ఆమె విశాల నేత్రాలు, రెండు చంద్రబింబాలులా, వెలుగు వెన్నెలలు కురిపిస్తున్నాయి. ఆ చూపులలో చిక్కుకోని మగాడు వుంటాడా అనిపించింది.

పొడవాటి ముక్కు, ఆ ముక్కు చివర్న దొండపళ్ళు వంటి పెదాలు, చిరునవ్వు ముఖంలో, పెదాల చాటున ముత్యాల్లా మెరిసిపోయే పలువరుస. రెండుచేతులతో జుట్టు వెనుకకు లాక్కుంటున్నప్పుడు, మబ్బుల చాటున చంద్రబింబంలా కనుపించే ముఖారవిందం, చంద్రాన్ని వివశుణ్ణి చేసేస్తున్నాయి.

చీరలోకొదిగిపోయిన ఐదున్నర అడుగుల ఆమె ఎత్తుకు తగిన శరీర లావణ్యం, సొగసూ, ఆమె కట్టుకున్న చీరకూ, పనిలో పనిగా ఆమె అందచందాలనూ రెట్టింపు చేస్తూందేమో అనిపిస్తూంది.

మదనుని సైతం మత్తెక్కించేలా వున్న ఆ సౌందర్యల హరిలో మునిగిపోయిన చంద్రానికి ఆమెను ఉన్నపళంగా దగ్గరకు లాగేసుకోవాలనిపించింది.

ఓహ్! బ్రహ్మదేవుడు మంచి మూడ్‌లో వుండగా, రహస్యంగా సృష్టించాడేమో! చీరకు జరీపువ్వులు, చెమ్కీ బిళ్ళలు, కుందన్ స్టోన్స్ అమర్చినట్లుగా, ఈమె దేహ సౌందర్యానికి అక్కడక్కడ బంగారం, వెండి, క్రోమియం లోహాలతో నగిషీలు చెక్కాడేమో- అటు వంటి నిగారింపు ఆమె శరీరంలో వుంది.

అయితే, ఈమె శృంగార భంగిమలో ఎలా వుంటుందనే ఆలోచన చంద్ర మనసులో కలగగానే, అతని వళ్ళు పులకరించిపోయి శరీరం గాలిలో తేలిపోయింది.

ఇలా గాలిలో తేలిపోతున్న చంద్రను-

"పాలుతాగండి" అంటూ, శరీర లావణ్యంతో పోటీపడుతున్న బంగారు గాజుల చేతితో పాలగ్లాసు చంద్ర ముందుకు చాపింది.

"నేను పాలు ఇంకేం తాగగలను? నీ సౌందర్యారాధనతో నా కడుపు నిండిపోయింది. వెన్నెల పిట్టా, నువ్వా నా కోసం పుట్టావు కదూ" అన్నాడు.

రామచిలుకల గుంపు నవ్వడి చేసినట్లుగా నవ్వింది. చకచకా ఆమె చుట్టూ నేలపై వెదకసాగేడు చంద్ర.

"ఏం పోయింది" అంది వెన్నెల. ఇది ఆమె రెండో

## పేరు మహిమా?

చిత్రం ఏమిటంటే 'కాజల్' పేరు ఉన్న హీరోయిన్లందరూ గొప్ప ఇమేజ్ తెచ్చుకున్నవాళ్లే. 'హమ్ కిసీసే కమ్ నహీ' ఫేమ్ కాజల్ కిరణ్‌కి ఒక్క సినిమాతోనే స్టార్‌డమ్ వచ్చేసింది. అలాగే, 'బాజీగర్' చిత్రంతో కాజోల్ తెచ్చుకున్న ఇమేజ్ అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే పేరుతో వచ్చిన కాజల్ అగర్వాల్ నటనకి 'చందమామ' చిత్రంలో మంచి మార్కులే పడ్డాయి. ఈ చిత్రానికి నంది అవార్డులు కూడా వచ్చాయి. కానీ కాజల్ ఒక్క హిట్టు కూడా కొట్టకపోయినా రామ్‌చరణ్‌తేజ సరసన 'ధీరుడు' చిత్రంలో నటిస్తూండటం గొప్ప విశేషమే. ఇది పేరు మహిమ అనుకోవాలా?

మాట. గదిలోకి వచ్చేక, పెళ్ళిచూపుల తరువాత మూడోమాట.

"ఏం లేదు ప్రియా. నువ్వు మాట్లాడేవుకదా. నీ నోటిలోంచి ముత్యాలు ఏవైనా రాలిపడిపోయాయేమో, ఏరుకుందామని వెదుక్కుంటున్నాను" అన్నాడు. మరల కిల కిలా నవ్వింది.

"పెళ్ళిచూపుల్లో నేను ఇష్టమో లేదో మీ అమ్మాయిని అడగండి అని మీ నాన్నగారితో అంటే వెంటనే నువ్వు కుంటూ లోపలికి వెళ్ళిపోయావు కదా! దాని అర్థం ఏమిటి?" అన్నాడు. ఆమె ఇంకా తల వంచుకునే వుంది.

"దాని అర్థం ఇదే" అని పాలగ్లాసు చంద్ర చేతిలో ఉంచింది. పాలగ్లాసు టీపాయ్ మీద పెట్టి-

"వెన్నెలా నీ ముఖం నాకు చూపించవా?" అన్నాడు గోముగా. ఇంకొంచెం తల వంచేసింది వెన్నెల.

మెల్లగా ఆమె చుబుకం పట్టుకుని తల పైకెత్తి-

"వెన్నెలా పెళ్ళి అంటే, ఇప్పుడు మన ఇద్దరినీ ఈ గదిలో బంధించేశారు చూడు. అది కాదు. ఆడా మగా పడకమీద కౌగిలిలో తొలి స్వర్గ సుఖాలను పొందడం అని అందరూ అనుకుంటారు. అమ్మాయి, అబ్బాయి దీనికోసమే పరితపిస్తుంటారు అంటారు. కాని చాలా తప్పు. జీవితమంతా మన ఇద్దరం సుఖంగా జీవించడం మొదటి ధ్యేయం. శారీరక సుఖం రెండోది, చివరిదీ కూడా. నువ్వేదైనా మాట్లాడు వినాలని వుంది."

"నాకు చిన్నతనం నుండీ విపరీతమైన సిగ్గు, మగాళ్ళంటే భయం. నేనేమి మాట్లాడగలను?" అంది ఎలాగో కూడబలుక్కుని. అప్పుడు మొదటిసారి ఆమె తల ఎత్తింది.

ఎదురుగా చంద్రశేఖర్. తనకన్నా ఎత్తుగా, పచ్చని మేని ఛాయలో జర్దోసి ఎంబ్రాయిడరీ వర్క్ చేసిన తెల్లని కాటన్ కుర్తా చుడీదార్ వేసుకున్నాడు. అతను వేసుకున్న డ్రెస్, అతని శరీరంపై అమరడం వలన, అందం అధికం అయింది. ఇంతటి అందగాడా తనకు భర్తగా లభించాడు? అనుకుంటూ ఆమె హృదయం పరవశంతో, వనంలో పింఛం పూర్తిగా విచ్చుకుని నాట్యం చేసే మయూరి వలె నర్తించింది.

"మరి ఏమిటి ఆలస్యం. వెళ్ళి అతని ఒడిలో కరిగిపో. అంత అందగాడి ఒడిలో నలిగిపోని నీ అందచందాలు ఎందుకే" అంటూ తొందర చేసింది ఆమె మనస్సు.

"ఏమిటాలోచిస్తున్నావ్" అంటూ ఆమెకు సిగ్గు, బిడియం, భయం తొలగించడానికి ప్రయత్నం చేయసాగేడు చంద్రం.

"పెళ్ళిలో సూత్రధారణ చేసేటప్పుడు గిచ్చాను కదా గాయమైందా, ఏదీ చూడనీ, రా ఇలా వచ్చి మంచం మీద కూర్చో" అన్నాడు. మెల్లిగా వచ్చి కూర్చుంది.

ఆమె మెడ వంపులు చూసి "అమ్మయ్య. ఏం గాయం కాలేదులే" అన్నాడు.

"తప్పు కాదూ! అలా చేస్తే చూసిన వాళ్ళు ఏం అనుకుంటారు?" అంది నెమ్మదిగా.

"ఎవరో ఏదో అనుకుంటే మనకెందుకు గానీ, నీకు బాగానే వుంది కదా" అన్నాడు.

"ఊ" అంది. అతను ఆమెను ముట్టుకుంటున్నకొద్దీ అత్తిపత్తి ఆకులా ముడుచుకుపోయింది వెన్నెల.

"చంద్రుని వింత కాంతిలో వెన్నెల పిండారబోసినట్లుగా విరాజిల్లుతుంది నీకు తెలుసును కదా. అలాగే నేను చంద్రుడినైతే, నువ్వు వెన్నెలవై, నేను ముట్టుకోగానే, నువ్వు పులకించి నన్ను నువ్వు కూడా పట్టుకోవాలి" అన్నాడు.

"అలాగే" అంది సిగ్గుతో.

"నడుముకు తాడు కట్టినప్పుడు, కొంచెం గట్టిగా గిల్లేను, గాయమైందేమో, ఏదీ చూస్తానుండు" అంటూ ఆమె పైట పక్కకు తప్పించి చూడాలని ప్రయత్నించాడు. అంతే, ఆమె శరీరం నిండా ముచ్చెమటలు పోశాయి. కనులు మూసుకొని బెడ్‌పై వాలిపోయింది. భయంతో వణికిపోతూంది. హోరుగాలికి ఊగే చిగురుటాకులాగా. జగ్‌లో నీళ్ళతో తన కండువా కొస తడిపి, ఆమె తలను తన వొడిలో పెట్టుకుని, సున్నితంగా ఆమె ముఖం తుడిచేడు. కళ్ళు తెరిచి లేవబోతున్న ఆమెను వారించి, ఆమె బుగ్గపై చుంబించి-



"వెన్నెలా, నిన్నేమీ చేయనే..భయపడకు" అన్నాడు. ఆందోళనతో ఆమె ముఖంలో చిరుసిగ్గు, రిలీఫ్ గోచరించాయి. అప్పుడు చంద్ర ఆమెతో-

"చూడు వెన్నెలా, యువకుడు అందమైన అమ్మాయితో సుఖం కోరుకోవడంలోనూ, అలాగే యువతి పెళ్ళి తరువాత తనకు నచ్చిన యువకుని కౌగిలిలో కరిగిపోవాలని ఆశించడమే వారిద్దరి అఖండ సౌఖ్యానికి కారణం. అయితే ఈ అఖండ సౌఖ్యం వలన కలిగే తన్మయత్వం, అమ్మాయి అబ్బాయిల పూర్తి అంగీకారంతో కలయిక జరిగినప్పుడే సాధ్యమవుతుంది.

అంతేకాని, ఈ అమ్మాయిని నేను పెళ్ళిచేసుకున్నాను గదా, ఆమె పెద్దలు ఈమెను నాకు అప్పగించేశారు గదా అని, నాకు ఈమెపై పూర్తి హక్కువుందని, అమ్మాయి అంగీకారం, ఇష్టంతో పనిలేకుండా ఆమెతో అతను సుఖించడం శోభనం కాదు. దానిని రేప్ అంటారు.

నువ్వు భయపడకు. నువ్వు నా వెన్నెల కుప్పవి. నా జీవితపు వెన్నెల కోటవి. తెలుసా? మనకు ముందు ముందు జీవితం ఎంతో వుంది" అంటూ మరో ముద్దు ఆమె బుగ్గలపై ఆవిష్కరించి "పడుకో ప్రశాంతంగా?" అన్నాడు.

వెన్నెల అనుకుంటోంది. 'పెళ్ళిలో లాజహోమంలో మంత్రాలకు అర్థం చెబుతూ, పురోహితులు 'నా మనసు తెలిసినవాణ్ణిగానూ, మంచి సంస్కారవంతుడిగానూ, నియమం నిజాయితీ వున్న తేజస్వినిగానూ నిన్ను గ్రహించాను' అని చెప్పమన్నారు.

అవును ముమ్మాటికీ నిజమే. చంద్ర తనలోని భావాలను భయాలను గ్రహించి, అర్థం చేసుకుని, నా అంగీకారం లేకుండా నలిపేయకుండా, తను వొప్పుకునే వరకూ తాజా పువ్వులా నన్ను వుంచేశారు. హేట్స్ ఆఫ్ టు మై డియర్ చంద్రా' అనుకుంటూ వెన్నెల, మంచంపై కనులు మూసుకుని పడుకుంది.

బెడ్ నిండా వున్న మల్లెపూలు, మధ్యలో లవ్ సింబల్‌గా అలంకరించబడిన గులాబీ పూలు వారిద్దరినీ చూసి, మమ్మల్ని ఎప్పుడు నలిపేస్తారు అన్నట్లుగా వుంది ఆ దృశ్యం.

☆

## అమృతారావు ప్రతిభ

కన్నడ సుందరి అమృతారావు పెరిగింది మాత్రం ముంబయిలోనే. అబ్కే బరస్, ఇష్క్-విష్క్ చిత్రాల ద్వారా మంచి నటిగా గుర్తింపు తెచ్చుకున్న అమృతారావు కెరీర్‌ని మలుపు తిప్పిన సినిమా మాత్రం 'వివాహ్'. ఆ తర్వాత తెలుగులో మహేష్‌బాబు సరసన 'అతిథి'లో తన అందచందాలు ప్రదర్శించినా నెగ్గుకురాలేకపోయింది. పూర్తి గ్రామీణ వాతావరణంలో శ్యామ్ బెనగల్ నిర్మించిన 'వెల్‌కమ్ టు సజ్జన్‌పూర్' ఆమె ప్రతిభను ఊహించని స్థాయికి తీసుకెళ్లింది. ఆ సినిమా చూసినవాళ్లకి పల్లె అందాలన్నీ అమృతారావులోనే కనిపించాయి మరి. అదృష్టం అనేది ఎప్పుడు ఎలా వరిస్తుందో చెప్పలేమనేది అందుకే!